| 21వ అధ్యాయము | | Luke Chapter 21 |
|---|---|---|
| కానుక పెట్టెలో తమ కానుకలను వేయుచున్న ధనవంతులను ఆయన పారజూచెను. | 1 | And he looked up, and saw the rich men casting their gifts into the treasury. |
| ఒక బీద విధవరాలు రెండు కాసులు అందులో వేయుచుండగా చూచి- | 2 | And he saw also a certain poor widow casting in thither two mites. |
| "ఈ బీద విధవరాలు అందరి కంటె ఎక్కువ వేసెనని మీతో నిజముగా చెప్పుచున్నాను, | 3 | And he said, ***Of a truth I say unto you, that this poor widow hath cast in more than they all:*** |
| వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి కానుకలు వేసిరి గాని ఈమె తన లేమిలో తనకు కలిగిన జీవనమంతయు వేసెను" అని వారితో చెప్పెను. | 4 | ***For all these have of their abundance cast in unto the offerings of God: but she of her penury hath cast in all the living that she had.*** |
| కొందరు-ఇది అందమైన రాళ్ళతోను అర్పితములతోను శృంగారింపబడి యున్నదని దేవాలయమును గూర్చి మాటలాడుచుండగా, | 5 | And as some spake of the **temple**, how it was adorned with goodly stones and gifts, he said, Matt 24:1, Mark 13:1 |
| ఆయన- "ఈ కట్టడములు మీరు చూచుచున్నారే, వాటిలో రాతి మీద రాయి యుండకుండ అవి పడద్రోయబడు దినములు వచ్చుచున్నవి" అని చెప్పెను. | 6 | ***As for these things which ye behold, the days will come, in the which there shall not be left one stone upon another, that shall not be thrown down.*** |
| అప్పుడు వారు - "బోధకుడా, ఆలాగైతే ఇవి ఎప్పుడు జరుగును? ఇవి జరుగ బోవునని సూచన ఏమి" అని ఆయన నడుగగా, | 7 | And they asked him, saying, Master, but when shall these things be? and what sign will there be when these things shall come to pass? |
| ఆయన- "మీరు మోసపోకుండా చూచుకొనుడి. అనేకులు నా పేరటవచ్చి - నేనే ఆయనననియు, కాలము సమీపించెననియు చెప్పుదురు మీరు వారి వెంబడిపోకుడి. | 8 | And he said, ***Take heed that ye be not deceived: for many shall come in my name, saying, I am Christ; and the time draweth near: go ye not therefore after them.*** |
| మీరు యుద్ధములను గూర్చియు కలహములను గూర్చియు వినినప్పుడు జడియకుడి ఇవి మొదట జరుగ వలసియున్నవి గాని అంతము వెంటనే రాదు" అని చెప్పెను. | 9 | ***But when ye shall hear of wars and commotions, be not terrified: for these things must first come to pass; but the end is not by and by.*** |
| మరియు ఆయన వారితో ఇట్లనెను - "జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును | 10 | Then said he unto them, ***Nation shall rise against nation, and kingdom against kingdom:*** **Isa 19:2, Matt 24:7, Mark 13:8** |
| అక్కడక్కడ గొప్ప భూకంపములు కలుగును తెగుళ్ళును కరవులును తటస్థించును, ఆకాశము నుండి మహాభయోత్పాతములును గొప్ప సూచనలును పుట్టును. | 11 | ***And great earthquakes shall be in divers places, and famines, and pestilences; and fearful sights and great signs shall there be from heaven.*** |
| ఇవన్నియు జరుగకమునుపు వారు మిమ్మును బలాత్కారముగా పట్టి, నా నామము నిమిత్తము మిమ్మును రాజులయొద్దకును అధిపతుల యొద్దకును తీసుకొని పోయి, సమాజ మందిరములకును చెరసాలలకును అప్పగించి హింసింతురు. | 12 | ***But before all these, they shall lay their hands on you, and persecute you, delivering you up to the synagogues, and into prisons, being brought before kings and rulers for my name's sake.*** |
| ఇది సాక్ష్యార్థమై మీకు సంభవించును. | 13 | ***And it shall turn to you for a testimony.*** |
| కాబట్టి మేమేమి సమాధానము చెప్పుదుమా అని ముందుగా చింతింపకుందుమని మీ మనస్సులో నిశ్చయించు కొనుడి. | 14 | ***Settle it therefore in your hearts, not to meditate before what ye shall answer:*** |
| మీ విరోధులందరు యెదురాడుటకును కాదనుటకును వీలుకాని వాక్కును జ్ఞానమును నేను మీకు అనుగ్రహింతును. | 15 | ***For I will give you a mouth and wisdom, which all your adversaries shall not be able to gainsay nor resist.*** |
| తల్లిదండ్రులచేతను సహోదరులచేతను బంధువుల చేతను స్నేహితులచేతను మీరు అప్పగింపబడుదురు వారు మీలో కొందరిని చంపింతురు. | 16 | ***And ye shall be betrayed both by parents, and brethren, and kinsfolks, and friends; and some of you shall they cause to be put to death.*** **Micah 7:6, Matt 10:21, Matt 10:35-36, Mark 13:12, Luke 12:53** |

| | | |
|---|---|---|
| నా నామము నిమిత్తము మీరు మనుష్యులందరి చేత ద్వేషింపబడుదురు. | 17 | ***And ye shall be hated of all men for my name's sake.*** **Matt 10:22, Matt 24:13, Mark 13:13** |
| గాని మీ తలవెంట్రుకలలో ఒకటైనను నశింపదు. | 18 | ***But there shall not an hair of your head perish.*** **Matt 10:30, Acts 27:34** |
| మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించు కొందురు. | 19 | ***In your patience possess ye your souls.*** |
| యెరూషలేము దండ్లచేత చుట్టబడుట మీరు చూచునప్పుడు దాని నాశనము సమీపమైయున్నదని తెలుసుకొనుడి" | 20 | ***And when ye shall see Jerusalem compassed with armies, then know that the desolation thereof is nigh.*** |
| "అప్పుడు యూదయలో నుండువారు కొండలకు పారిపోవలెను దాని మధ్య నుండు వారు వెలుపలికి పోవలెను పల్లెటూళ్ళలోని వారు దానిలో ప్రవేశింప కూడదు. | 21 | ***Then let them which are in Judaea flee to the mountains; and let them which are in the midst of it depart out; and let not them that are in the countries enter thereinto.*** |
| లేఖనములలో వ్రాయబడిన వన్నియు నెరవేరుటకై అవి ప్రతిదండన దినములు. | 22 | ***For these be <u>the days of vengeance,</u> that all things which are written may be fulfilled.*** **Hosea 9:7** |
| ఆ దినములలో గర్భిణులకును పాలిచ్చువారికిని శ్రమ. భూమి మీద మిక్కిలి యిబ్బందియు, ఈ ప్రజల మీద కోపమును వచ్చును. | 23 | ***But woe unto them that are with child, and to them that give suck, in those days! for there shall be great distress in the land, and wrath upon this people.*** |
| వారు కత్తి వాత కూలుదురు చెరపట్టబడిన వారై సమస్తమైన అన్యజనముల మధ్యకు పోవుదురు అన్యజనముల కాలములు సంపూర్ణమగు వరకు యెరూషలేము అన్యజనముల చేత త్రొక్కబడును. | 24 | ***And they shall fall by the edge of the sword, and shall be led away captive into all nations: and Jerusalem shall be trodden down of the Gentiles, until the times of the Gentiles be fulfilled.*** **Deut 4:26, Matt 21:41, Heb 2:3** |
| మరియు సూర్య చంద్ర నక్షత్రములలో సూచనలును, భూమిమీద సముద్రతరంగ ముల ఘోషవలన కలవరపడిన జనములకు శ్రమయు కలుగును. | 25 | ***And there shall be signs in the sun, and in the moon, and in the stars; and upon the earth distress of nations, with perplexity; the sea and the waves roaring;*** |
| ఆకాశమందలి శక్తులు కదలింపబడును గనుక లోకము మీదికి రాబోవుచున్న వాటి విషయమై భయము కలిగి, మనుష్యులు యెదురుచూచుచు ధైర్యము చెడి కూలుదురు. | 26 | ***Men's hearts failing them for fear, and for looking after those things which are coming on the earth: for the powers of heaven shall be shaken.*** **Isa 13:10 Matt 24:29 Mark 13:25** |
| అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహా మహిమ తోను మేఘారూఢుడై వచ్చుట చూతురు. | 27 | ***And then shall they see <u>the Son of man coming in a cloud</u> with power and great glory.*** **Dan 7:13, Matt 24:30, Mark 13:26** |
| ఇవి జరుగ నారంభించినప్పుడు మీరు ధైర్యము తెచ్చుకొని మీ తల లెత్తుకొనుడి, మీ విడుదల సమీపించు చున్నది" అనెను. | 28 | ***And when these things begin to come to pass, then look up, and lift up your heads; for your redemption draweth nigh.*** |
| మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను – "అంజూరపు వృక్షమును సమస్త వృక్షములను చూడుడి. | 29 | **And he spake to them a parable; *Behold the fig tree, and all the trees;*** **Matt 24:32** |
| అవి చిగురించుట చూచి వసంతకాల మప్పుడే సమీపమాయెనని మీయంతట మీరు తెలిసికొందురు గదా? | 30 | ***When they now shoot forth, ye see and know of your own selves that summer is now nigh at hand.*** |
| అటువలె మీరు ఈ సంగతులు జరుగుట చూచినప్పుడు దేవుని రాజ్యము సమీపమాయెనని తెలిసికొనుడి. | 31 | ***So likewise ye, when ye see these things come to pass, know ye that the kingdom of God is nigh at hand.*** **Dan 2:44, Matt 3:2, Matt 4:17, Matt 4:23, Matt 6:10, Matt 10:7, Matt 12:28, Luke 10:9, Luke 11:20** |
| అవన్నియు జరుగువరకు ఈ తరముగతింపదని నిశ్చయము గా మీతో చెప్పుచున్నాను. | 32 | ***Verily I say unto you, This generation shall not pass away, till all be fulfilled.*** |
| ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలే మాత్రమును గతింపవు. | 33 | ***Heaven and earth shall pass away: but my words shall not pass away.*** **Psa 102:26, Isa 51:6, Jer 31:36, Matt 24:35, Mark 13:31, Heb 1:11** |
| మీ హృదయములు ఒక వేళ తిండి వలనను మత్తువలనను ఐహిక విచారముల | 34 | ***And take heed to yourselves, lest at any time your hearts be overcharged with surfeiting, and drunkenness, and cares of this life, and so that*** |

| | | |
|---|---|---|
| వలనను మందముగా నున్నందున ఆ దినము ఆకస్మాత్తుగా మీ మీదికి ఉరి వచ్చినట్టు రాకుండా మీ విషయమై మీరు జాగ్రత్తగా నుండుడి. | | ***day come upon you unawares.*** |
| ఆ దినము భూమియందంతట నివసించు వారందరి మీదికి అకస్మాత్తుగా వచ్చును. కాబట్టి మీరు | **35** | ***For as a snare shall it come on all them that dwell on the face of the whole earth.*** |
| జరుగబోవు వీటి నెల్లను తప్పించుకొని మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తి గలవారగు నట్లు ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు మెలకువగా నుండుడి” అని చెప్పెను. | **36** | ***Watch ye therefore, and pray always, that ye may be accounted worthy to escape all these things that shall come to pass, and to stand before the Son of man.*** **Matt 24:42, Matt 25:13, Mark 13:33, 1st Cor 16:13** |
| ఆయన ప్రతి దినము పగటి యందు దేవాలయములో బోధించుచు, రాత్రివేళ ఒలీవల కొండకు వెళ్ళుచు కాలము గడుపుచుండెను. | **37** | And in the day time he was teaching in the temple; and at night he went out, and abode in the mount that is called the mount of Olives. |
| ప్రజలందరు ఆయన మాట వినుటకు దేవాలయములో ఆయన యొద్దకు పెందలకడ వచ్చుచుండిరి. | **38** | And all the people came early in the morning to him in the temple, for to hear him. |